# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 3.1.2025

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 209 || వెల (Price) రూ.6.50

శుక్రవారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 5-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: చవితి రాత్రి 11-40 వరకు. నక్షత్రం: ధనిష్ఠ రాత్రి 10-22 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-16 నుంచి మర్నాడు ఉదయం 6-48 వరకు. రాహుకాలం: పగలు 10-57 నుంచి పగలు 12-20 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-01 నుంచి ఉదయం 9-45 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-42 నుంచి పగలు 1-27 వరకు. అమృతకాలం: పగలు 12-18 నుంచి పగలు 1-51 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## నలుగురికి ఖేల్‌రత్న

గుకేశ్, మనూ, ప్రవీణ్, హర్మన్‌ప్రీత్‌కు పురస్కారం

తెలంగాణ అమ్మాయి దీప్తి జివాంజీకి అర్జున

జ్యోతి యర్రాజీకీ చోటు

› 12



## మేకిన్ ఇండియా మజాక్!

దేశంలో తయారీ రంగం కుదేలు

ఏడాది కనిష్ఠానికి వృద్ధిరేటు డౌన్

డిసెంబర్‌లో 56.4గానే నమోదు

కొత్త ఆర్డర్లు లేక పడకేసిన ఉత్పత్తి

› 8



# ఈస్ట్ సిటీపై వక్ఫ్ బాంబ్

## 20 వేల ఇండ్లు చక్రబంధంలోకి

## 100 కాలనీలకు ముప్పు

## ఆందోళనలో వేల కుటుంబాలు

### వేలాది ఎకరాలు వక్ఫ్‌బోర్డ్ భూములుగా గుర్తింపు


మూడు నెలల క్రితమే రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తూ ఉత్తర్వులు

మౌలాలి, అన్నోజిగూడ, రాంపల్లి, మేడిపల్లి, పలు కాలనీలు

పర్మిషన్లు, పన్నులు కట్టిన ఇండ్లూ నిషేధిత జాబితాలోకి!

హైడ్రాతో తేరుకోకముందే సర్కార్ మరో పిడుగు

తూర్పు హైదరాబాద్ రియల్‌ఎస్టేట్‌కు చావుదెబ్బ



వక్ఫ్‌బోర్డు పేర్కొన్న భూములను నిషేధిత జాబితాలోకి చేర్చాలని సూచిస్తూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రిజిస్ట్రార్‌కు రాష్ట్ర రిజిస్ట్రేషన్లశాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వు కాపీ

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 2 (నమస్తే తెలంగాణ): ఓల్డ్ సఫిల్‌గూడలోని ద్వారకామయి కాలనీలో 15ఏండ్ల క్రితం ఓ వ్యక్తి 90 గజాల జాగ కొనుగోలు చేశాడు. అక్కడ ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్నాడు. ఇటీవల ఇంటిపై రుణం తీసుకునేందుకు బ్యాంకుకు వెళ్లగా మార్టిగేజ్ కాదని అధికారులు తేల్చిచెప్పారు. ఎందుకుని ఆరా తీస్తే ఆ భూమి వక్ఫ్‌బోర్డుకు చెందినదని, ఆ భూమి కొనుగోలు, అమ్మకం, రుణం తీసుకోవడంపై నిషేధం ఉందని స్పష్టంచేశారు. అసలు ఆ భూమిపై యాజమాన్య హక్కే లేదని తెలిసింది... మౌలాలీలోని భరత్‌నగర్‌కాలనీలో నివాసముంటున్న ఓ వ్యక్తి చాలా ఏండ్ల క్రితం 150 గజాల జాగను › 2వ పేజీలో

# దరఖాస్తు చేస్తేనే భరోసా

## పంట పెట్టుబడి సాయంపై క్యాబినెట్ సబ్‌కమిటీ నిర్ణయం

5 నుంచి 7వ తేదీ వరకు రైతుల నుంచి అప్లికేషన్ల స్వీకరణ

గ్రామసభల్లో చర్చ.. పంట వేసిన రైతుకే ఇవ్వాలని నిర్ణయం

ఎంత భూమిలో.. ఏ పంట వేశారో రైతులవారీగా వివరాలు

4న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం

హైదరాబాద్, జనవరి 2(నమస్తే తెలంగాణ): రైతు భరోసా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించనున్నది. రైతు భరోసా కోసం రైతుల నుంచి దరఖాస్తు తీసుకోవాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్టు తెలిసింది. దరఖాస్తుల ఆధారంగానే రైతులకు పెట్టుబడి సాయం పంపిణీ చేయాలని నిర్ణయించింది. గురువారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క నేతృత్వంలోని క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ అయింది. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీ కీలక ప్రతిపాదన చేసినట్టు లీకులు ఇచ్చింది. ఇందులో భాగంగానే ప్రతి రైతు నుంచి దరఖాస్తు తీసుకోవాలని నిర్ణయించినట్టు వెల్లడించింది. ఈ నెల 5,6,7 తేదీల్లో గ్రామసభలు నిర్వహించి, రైతుభరోసాపై చర్చించి రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించింది. రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉన్నది? ఇందులో ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారు? ఏ పంట ఎన్ని ఎకరాల్లో



సాగు చేశారు? వంటి వివరాలను నేరుగా దరఖాస్తు ద్వారా రైతుల నుంచే తీసుకోనున్నారు. తద్వారా పంట సాగు చేసిన రైతులకు మాత్రమే రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించారు. సబ్ కమిటీ రైతుభరోసా విధివిధానాలపై రూపొందించిన నివేదికను ఈ నెల 4న జరిగే క్యాబినెట్ సమావేశానికి అందించనున్నది. క్యాబినెట్ భేటీలో ప్రభుత్వం విధి విధానాలపై ఓ నిర్ణయం తీసుకోనున్నది.

## ఆరేండ్లుగా లేనిది.. ఇప్పుడెందుకు?

రైతు భరోసాకు దరఖాస్తులు.. సర్కారు తీరుపై అనుమానాలు

అన్నదాతలనే దోషులుగా తేల్చి, చివరికి కోతలు పెట్టేందుకేనా ఈ నిర్ణయం?

సర్కారు వద్ద సాగుభూమి వివరాల్లేవా?

శాటిలైట్ సర్వేతో పాటు ఏఈవోల ద్వారా సాగు లెక్కలు తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

అయినా మళ్లీ దరఖాస్తులంటూ మెలిక

అప్లయ్ చేయకపోతే సాయం ఉండదా?

రైతుల చేతుల్ని వారి నెత్తిన పెట్టే ఎత్తుగడ

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై విమర్శలు

హైదరాబాద్, జనవరి 2(నమస్తే తెలంగాణ): రైతు భరోసా కోసం రైతుల నుంచి దరఖాస్తు తీసుకోవాలన్న క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయంపై రైతులు అనేక అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. గత ఆరేండ్లుగా లేనిది ఇప్పుడు కొత్తగా దరఖాస్తు తీసుకోవాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వద్ద భూముల వివరాలు, పంటల సాగు వివరాలు ఉన్నప్పటికీ, మళ్లీ ఈ ప్రహసనం ఎందుకనే చర్చ జరుగుతున్నది. ఫైనల్‌గా రైతు భరోసాను దరఖాస్తు ఆధారంగా › 2వ పేజీలో





# నేడు బీసీల రణభేరి

## ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో బీసీ మహాసభ

42% రిజర్వేషనే లక్ష్యంగా ఇందిరాపార్క్ వద్ద సభ

రోజంతా ఉత్కంఠ తర్వాత అనుమతించిన పోలీసులు

విద్యార్థి జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల మద్దతు

సర్పంచుల సంఘం, పలు బీసీ సంస్థల సంఘీభావం

కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే: కవిత

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్లతో ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వంపై రణభేరి మోగించారు. ఈ విషయాల్లో గత కొన్నాళ్లుగా బీసీల్లో చైతన్యం తీసుకొస్తున్న ఆమె.. శుక్రవారం హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున బీసీ మహాసభ నిర్వహణకు ముందుకొచ్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఇందిరాపార్కు వద్ద ఈ బీసీ మహాసభ నిర్వహించనున్నారు. కవిత పిలుపు మేరకు ఇప్పటికే వివిధ బీసీ, ప్రజాసంఘాలు మహాసభకు సంఘీభావం ప్రకటించాయి. తాజాగా గురువారం మరో రెండు సంఘాలైన విద్యార్థి జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఎమ్మెల్సీ కవిత తలపెట్టిన బీసీ మహాసభ కార్యక్రమానికి గురువారం సాయంత్రం వరకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి అనుమతి ఇవ్వకపోవడంపై బీసీ సంఘాల ప్రతినిధుల్లో ఆందోళన నెలకొన్నది. దీంతో ప్రభుత్వ తీరుపై బీసీ సంఘాలు తీవ్రంగా మండిపడ్డాయి. సావిత్రీబాయి › 5వ పేజీలో





Terms & conditions apply. Images are for representation purpose. The dark shade on the glass is due to lighting effect. Features and accessories shown may not be a part of standard equipment and are subject to change without prior notice. The actual car colour may vary. ^^ Total benefits up to ₹ 3 00 000 (including dealer benefit) applicable on Taigun GT DSG, inclusive of all benefits. #Price mentioned is a special offer price for Taigun and Virtus, Comfortline inclusive of all benefits. All applicable benefits at the sole discretion of the authorised dealer. 1% cess extra for Kerala. ** Labour charges free for services applicable on mileage of 1 000, 7 500 and 15 000 kilometers. Additional Scrappage Benefits up to ₹ 20 000***

Authorised Dealers: **Volkswagen Hitec City:** 8588821702; **Volkswagen Hyderabad (Gachibowli):** 8588821702; **Volkswagen Hyderabad (Banjara Hills):** 9121391213; **Volkswagen Kompally:** 8645322091; **Volkswagen Deccan (L B Nagar):** 9160680000; **Volkswagen Secunderabad (Neredmet):** 9873484014; **Volkswagen SP Road:** 9873484014; **Volkswagen Somajiguda:** 9121391213; **Volkswagen Kukatpally:** 7799996272; **Volkswagen Mehdipatnam:** 9160680000


## సింగరేణిలో సభ్యత్వ ‘వసూళ్లు’!



కార్మికుల కష్టార్జితంపై సంఘాల కన్ను

ఒక్కో కార్మికుడి నుంచి నెలనెలా రూ.50 చొప్పున వసూలుకు సన్నాహాలు

నెలకు రూ.20 లక్షల వరకు వసూలుకు స్కెచ్

గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఖాతాల్లో జమ

ఆమోదముద్ర వేస్తూ కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం › 6

సంతకాలు లేకుండా వసూలుపై కార్మికుల ఆగ్రహం

2017లోనే వసూళ్లను నిలిపివేసిన కేసీఆర్ సర్కార్

## విద్యార్థుల మరణాలపై ఎన్సీపీసీఆర్ సీరియస్

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నోటీసు

గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్‌పై ఆగ్రహం

15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం › 5

# ‘సర్వే తప్పనిసరి’పై సర్కారు వెనక్కి?

## భూభారతి బిల్లులో నిబంధనను మార్చే యోచన

భూ క్రయవిక్రయాలకు ముందు శాటిలైట్ సర్వే తప్పనిసరి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మెలిక

రైతుపై అదనపు భారం పడుతుందని విమర్శలు

రాష్ట్రంలో తీవ్రంగా ప్రభుత్వ సర్వేయర్ల కొరత

వీఆర్వోలు, వీఆర్‌ఏలను నియమించాలని ప్లాన్

వ్యతిరేకత నేపథ్యంలో నిర్ణయంపై వెనుకడుగు!



హైదరాబాద్, జనవరి 2(నమస్తే తెలంగాణ): రైతులు వ్యవసాయ భూములు అమ్మాలన్నా, కొనాలన్నా ‘భూ సర్వే’ తప్పనిసరి చేయాలన్న నిబంధనపై ప్రభుత్వం వెనక్కి తగ్గుతున్నట్టు సమాచారం. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన భూ భారతి బిల్లులో భాగంగా ఈ నిబంధనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. భూమిని అమ్మే సమయంలో ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే చేయించి, ఆ మ్యాప్‌ను రెవెన్యూ అధికారులకు అప్పగించాలని నిబంధన విధించింది. అయితే దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నిబంధన రైతుల పాలిట గుదిబండగా మారుతుందని నిపుణులు మండిపడ్డారు. రైతు ఆఫీసుల చుట్టూ, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు › 2వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 74 | 101 | 178 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 123 | 203 |

Conditions Apply

Issued in the interest of consumers


కాంగ్రెస్ గ్యారెంటీ దివాలా

• హిమాచల్.. డౌన్‌ఫాల్

## సబ్సిడీలకు మంగళం!

గ్యారెంటీలకు కోత పెడుతున్న కాంగ్రెస్ సర్కారు

300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ › 7

హామీని అమలు చేయకపోగా125 యూనిట్ల వరకు ఉన్న సబ్సిడీనీ ఎత్తివేసేందుకు యత్నం

• కర్ణాటక.. కటకట

## బస్సు చార్జీల బాదుడు

15% పెంచిన కర్ణాటక కాంగ్రెస్ సర్కారు

‘ఉచిత బస్సు’ భారం తగ్గించుకునే ప్లాన్

శక్తి పథకంతో దివాలా తీస్తున్న ఆర్టీసీలు

1,694 కోట్లు బకాయి పడ్డ ప్రభుత్వం › 7

బకాయిలు చెల్లించలేక చార్జీల పెంపు!